ప్రజాశక్తి

బుధవారం 24 డిసెంబర్ 2025 · 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

రబీపైనే ఆశలు

- అపరాల సాగుకు రైతులు ప్రాధాన్యం
- విత్తనాల ధర మార్కెట్లోనే తక్కువ

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ఖరీఫ్ పంటల సాగు తుదిదశకు చేరుకుంది. మొంథా తుపాను దెబ్బకు ఖరీఫ్‌లో పంటల దిగుబడులు గణనీయంగా తగ్గి నష్టపోయిన రైతులు రబీ పంటపై ఆశలు పెట్టుకున్నారు. దాళ్వా వరికి నీరు విడుదల చేయకపోవడంతో 60 వేల ఎకరాల చౌడు భూముల్లో ఐదో సంవత్సరం ఒక్క పంటతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఖరీఫ్ వరి మాగాణుల్లో రబీలో రెండో పంటగా అపరాల సాగుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ సీజన్‌లో ప్రభుత్వం రాయితీపై సరఫరా చేస్తున్న అపరాల విత్తనాలు ధరలు అధికంగా ఉండటంతో రైతులు ఎక్కువగా బహిరంగ మార్కెట్‌లోనే అపరాల విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు.

రబీలో సీజన్‌లో జిల్లాలో లక్ష 44 వేల 803 హెక్టార్లలో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా. ఇప్పటి వరకు 64,995 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేశారు. వరి మాగాణుల్లో రెండో పంటగా మినుము అత్యధిక విస్తీర్ణంలో 1, 20,796 హెక్టార్లలో మినుము పంట సాగు చేస్తారని (మిగతా 2లో)

2025-26 రబీ సీజన్‌లో సాగు వివరాలు

పంట	అంచనా(హెక్టార్లలో)	విస్తీర్ణం(హెక్టార్లలో)
వరి	12,294	897
మొక్కజొన్న	4,974	1814
జొన్న	1,583	65
మినుము	1,20,798	60,750
పెసలు	4,209	1375
పొగాకు	60	44
వేరుశనగ	639	48
నువ్వులు	256	02
మొత్తం	**1,44,803**	**64,995**

ఎసిబి అధికారుల సోదాలు

ఇబ్రహీంపట్నం ఇన్చార్జి సబ్‌రిజిస్ట్రార్, జూనియర్ అసిస్టెంట్ ఇళ్లల్లో తనిఖీలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ, ఇబ్రహీంపట్నం

అవినీతి నిరోధక శాఖ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా సోదాలు కొనసాగిస్తున్న నేపథ్యంలో ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. భవానీపురం టెలిఫోన్ కాలనీలోని ఆయన నివాసంలో మంగళవారం ఉదయం ఆరు గంటల నుంచి అధికారులు తనిఖీలు నిర్వహించారు. అలాగే కొండపల్లిలోని జూనియర్ అసిస్టెంట్ దివ్య ఇంట్లోనూ సోదాలు కొనసాగాయి. అటెండర్ స్థాయి నుంచి సీనియర్ అసిస్టెంట్ స్థాయికి చేరుకున్న మహమ్మద్ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ బదిలీపై వెళ్లిన నేపథ్యంలో ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో రిజిస్ట్రార్ కార్యాలయంలో అనేక అక్రమాలు అవినీతి చోటుచేసుకున్నట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ మహమ్మద్ ఇంటితో పాటు అదే ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న దివ్య ఇంట్లోనూ ఏకకాలంలో ఎసిబి అధికారులు చేపట్టిన సోదాలు రాత్రి వరకు కొనసాగాయి. ఎసిబి అధికారుల తనిఖీల నేపథ్యంలో గాంధీనగర్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డి.శ్రీనివాసరావును ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్‌గా, సాయిరాజును జూనియర్ అసిస్టెంట్‌గా తాత్కాలికంగా నియమించినట్లు సమాచారం.

మహమ్మద్

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

రుణాలందించి వ్యాపారాభివృద్ధికి తోడ్పడాలి

బ్యాంకర్ల సమావేశంలో కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

పిఎంఈజిపి, పిఎంఎఫ్ఎంఈ వంటి ప్రభుత్వ పథకాలకు అత్యధిక ప్రాధాన్యతతో విరివిగా రుణాలు అందించి వ్యాపారాభివృద్ధికి తోడ్పడాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మీకోసం సమావేశం హాలులో జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల సమితి సమావేశం, జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపాధి హామీ కార్యక్రమం (పీఎంఈజీపి) కింద 121 దరఖాస్తులు బ్యాంకులకు రాగా అందులో 30 దరఖాస్తులకు 1.65 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, 11 తిరస్కరించారని, ఇంకనూ పెండింగ్‌లో ఉన్న 89 దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలన్నారు. పిఎమ్ఎఫ్ఎమ్ఈ పథకం కింద 35 దరఖాస్తులు బ్యాంకుల వద్ద అపరిష్కృతంగా ఉన్నాయని వెంటనే వాటిని పరిశీలించి సరైన సమగ్ర ప్రాజెక్టు నివేదిక తెప్పించుకుని రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ నెల 31వ తేదీ నాటికి ఈ రెండు పథకాల్లో పురోగతి కనపడేలా చొరవ తీసుకోవాలన్నారు. జిల్లాలోని 170 మంది మహిళా వ్యాపారవేత్తలను గుర్తించామని వారికి రుణాలు అందించి వ్యాపారాభివృద్ధికి తోడ్పడాలన్నారు. కొందరు చిరు వ్యాపారులు బాగా వ్యాపారం చేస్తున్నారని అటువంటి వారి వ్యాపార విస్తరణకు దోహదపడాలన్నారు. పిఎం సూర్యఘర్ పథకం కింద అమల్లో రాష్ట్రంలోనే కృష్ణాజిల్లా అగ్రస్థానంలో ఉందని, అదే తరహాలో అన్ని ప్రభుత్వ పథకాలు సజావుగా అమలయ్యేందుకు జిల్లా అధికారులు బ్యాంకర్లు సమన్వయంతో కృషి చేయాలన్నారు. బ్యాంకు లింకేజీలో 126 శాతం, ఉత్పత్తి ఆధారిత రుణాలు మంజూరులో 127 శాతం సాధించి జిల్లా అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఈ సమావేశంలో ఆర్బిఐ ప్రతినిధి నవీన్, ఇండియన్ బ్యాంక్ ఏజీఎం రామకృష్ణ రామమూర్తి, నాబార్డ్ మిలింద్ చౌసల్కర్, ఎల్‌డిఎం రవీంద్ర రెడ్డి, హరిహరనాథ్, సాయిబాబు అధికారులు పాల్గొన్నారు.

8 నుంచి అమరావతోత్సవాలు

- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ మరో ఉత్సవానికి వేదిక కానుందని, జనవరి 8 నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆవకాయ్ పేరుతో సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవం జరగనుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్, టీమ్‌వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్ తదితరులతో కలిసి కలెక్టర్ ఉత్సవాల వివరాలను తెలిపారు. అమరావతిని సాంస్కృతిక సాహితీ రాజధానిగా తీర్చిదిద్దేందుకు ఈ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ పున్నమి ఘాట్, భవానీ ఐల్యాండ్‌లో నిర్వహించే ఉత్సవాలకు ప్రవేశం ఉచితమని, ఈ ఉత్సవాలను సిఎం ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వ సంపదకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామన్నారు. అమరావతిని సాహితీ, కళల రాజధానిగా మార్చేందుకు తొలిమెట్టుగా ఉత్సవాలు జరగనున్నాయని చెప్పారు. మూడు రోజుల పాటు జరగనున్న వేడుకల్లో భాగంగా తెలుగు సినిమా మూలాలు, సాహిత్య నేపథ్యం, నేటి మార్పులపై చర్చలు, ప్రదర్శనలు ఉంటాయన్నారు. సంగీత ప్రదర్శనలు, హెర్ ఫ్రేమ్స్, హెర్ ఫైర్ ప్రదర్శనలు, ది మ్యూజిక్, మస్తీ, మ్యాజిక్, టైమ్ లెస్ టేల్స్, ముషాయిరా ఎక్స్‌పీరియన్స్ వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. స్థానిక కళాకారులను ఈ ఉత్సవాల ద్వారా ప్రోత్సహించనున్నట్లు వివరించారు. వారసత్వ యాత్రలు, ఘాట్ ఫెర్రీ ప్రయాణాలు, రుచికరమైన స్థానిక వంటకాలతో కూడిన ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అనంతరం ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

సిఐటియు మహాసభ పోస్టర్ ఆవిష్కరణ 3లో

మహిళా పాడి రైతులకు సన్మానం 4లో

104 ఉద్యోగుల ధర్నా

వార్త 3లో

బందరులోని కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్‌లో ధర్నా చేస్తున్న 104 ఉద్యోగులు

పంపిణీ సంస్థల ప్రతిపాదనలు అసంబద్ధం

విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక

ప్రజాశక్తి-విజయవాడ: 2026-27 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ ఛార్జీల నిర్ణయం కోసం పంపిణీ సంస్థలు చేసిన ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక కన్వీనర్ ఎంవి ఆంజనేయులు అన్నారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంపిణీ సంస్థలు చేసిన ప్రతిపాదనలలో స్థానిక సంస్థలు సరఫరా చేసే మంచినీటికి యూనిట్‌కు రూ.6.65 నుండి రూ.7.65 వరకు, దాదాపు పది లక్షల ఎకరాలలో పంటలకు ఉపకరించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు యూనిట్‌కు రూ.6.40 నుండి రూ.7.15 వరకు వసూలు చేయటానికి ప్రతిపాదించారని తెలిపారు. మత సంస్థలకు తక్కువ ధరకు ఇస్తూ, ప్రజలకు నిత్యావసరమైన మంచినీటి సరఫరాకు, పంటలు పండించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు అధిక రేటు నిర్ణయించడం దారుణమని పేర్కొన్నారు. చిన్న బడ్డీ కొట్టు కనెక్షన్‌కు ఫిక్స్‌డ్ ఛార్జీ కిలోవాట్‌కు రూ.75 వసూలు చేస్తూ, మతసంస్థలకు మాత్రం కిలోవాట్‌కు రూ.30 వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల జీవనాధారమైన వాటికి అధిక రేట్లు నిర్ణయించటం దారుణమన్నారు. మతసంస్థలకు ప్రతిపాదించిన విధంగానే, స్థానిక సంస్థలు సరఫరా చేసే మంచినీటికి, ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథకాలకు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు యూనిట్ రేటు రూ.5గా ప్రతిపాదించాలని, ఎల్‌టి కేటగిరి 2(ఎ) క్రింద ఉన్న చిన్న వ్యాపారులకు, స్థానిక సంస్థలు సరఫరా చేసే మంచినీటికి ఫిక్స్‌డ్ చార్జీ కిలోవాట్‌కు రూ.30గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ టారీఫ్ ప్రతిపాదనలలో సోలార్ ప్యానెళ్లు తయారు చేసే కంపెనీలకు ఉచిత విద్యుత్ ప్రకటించడం దారుణమన్నారు. ఈ కంపెనీలు చేసేది వ్యాపారమని, పైగా ఈ ప్యానెళ్లు అత్యధికంగా ఎగుమతులకు ఉద్దేశించినవని, వాటికి ఉచిత విద్యుత్ ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఉదయం 6 నుండి 10 గంటల వరకు, సాయంత్రం 6 నుండి 10 గంటల వరకు డిమాండ్ ఎక్కువగా ఉన్న సమయాలను ఉదయం 5 నుండి 9 గంటలుగా, సాయంత్రం 7 నుండి 11 గంటలుగా మార్చారన్నారు. పీక్ సమయాల్లో అదనంగా యూనిట్ రూపాయి చొప్పున వినియోగదారులపై భారాన్ని మోపుతున్నారని చెప్పారు. ఈ సమావేశంలో ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.సాంబిరెడ్డి, కోశాధికారి సుందరరామరాజు, పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి ఎ.పున్నారావు, రైల్వే పెన్షనర్స్ యూనియన్ నాయకులు ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్

ప్రజాశక్తి - మంగళగిరి: రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి, మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ -4 పోటీలు కోలాహలంగా కొనసాగుతున్నాయి. 3వ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు 10 జట్ల మధ్య 5 మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో జేకేసీ యూత్ వర్సెస్ పీసీ వైల్డ్ థండర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో జేకేసీ యూత్ విజయం సాధించింది. రఫ్ రైడర్స్ చినకాకాని వర్సెస్ వారాహి వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో రఫ్ రైడర్స్ చినకాకాని జట్టు గెలుపొందింది. రైల్వే లైన్స్ వర్సెస్ యంగ్ స్టార్స్ సీకే మధ్య జరిగిన మాచ్చ్ లో రైల్వే లైన్స్ జట్టు, 6వ బెటాలియన్ వర్సెస్ రైజింగ్ స్టార్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో 6వ బెటాలియన్, టీమ్ భార్గవ పేట వర్సెస్ రన్ రైడర్స్ రెసిడెన్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో టీమ్ భార్గవ పేట జట్లు విజయం సాధించాయి. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారులకు మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో నగదు బహుమతి, ట్రోఫీలను కూటమి నాయకులు అందజేశారు.

డిప్యూటీ డీఈఓ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- తాడేపల్లి: పదో తరగతి విద్యార్థిని విద్యార్థుల ఉత్తమ ఫలితాలకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాశక్తి కార్యక్రమము, 100 రోజుల సంసిద్ధత కార్యక్రమం అమలు, పనితీరును తెనాలి ఉప విద్యాశాఖ అధికారిణి జి.శాంతకుమారి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలను

ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్లిప్ టెస్టుల మార్కులు మరియు రైసింగ్ స్టార్స్,షైనింగ్ స్టార్స్ విద్యార్థిని విద్యార్థుల ప్రగతిని రికార్డులను పరిశీలించారు. బడికి సరిగా హాజరుకాని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులను బడికి ప్రతిరోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, గత సంవత్సరం కంటే మెరుగైన 10వ తరగతి ఫలితాలు సాధించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో కృషి చేస్తే అత్యుత్తమ ఫలితాలు సాధ్యపడతాయని తెలిపారు. ఎంఈఓ డి.నాగేశ్వరరావు మాట్లాడుతూ చదువులో వెనకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని ఉత్తీర్ణతకు చేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాటిరెడ్డి మాట్లాడారు. తమ పాఠశాల నుండి అధిక సంఖ్యలో ఎన్ ఎం ఎస్ స్కాలర్షిప్‌కి తర్వాత సాధిస్తున్నారని వివరించారు. మండల, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించడంతోపాటు, సైన్స్ ప్రాజెక్ట్, క్విజ్ కార్యక్రమాలు, డిబేటింగ్, ఒకేషనల్ ట్రైనింగ్ పొందు తున్నారని, ప్రభుత్వం జారీ చేసే సర్టిఫికెట్ అందుకుంటు న్నారని చెప్పారు. కార్యక్రమంలో యు.భాస్కర హనుమత్ ప్రసాద్, ఉపాధ్యాయులు ఎస్‌కె.అన్వర్, ఉమా కుమారి, నాంచారయ్య, భువనేశ్వరి పాల్గొన్నారు.

ప్రపంచ రాజధానంటూ.. లక్షల ఎకరాలా..?

అవసరానికి మించి భూములు తీసుకుంటే ప్రత్యక్ష కార్యాచరణ : సిపిఐ

ప్రజాశక్తి - తుళ్లూరు: 50 వేల ఎకరాలతో అమరావతి మున్సిపాలిటీగా మాత్రమే ఉంటుందని చెబుతున్న ప్రభుత్వానికి ప్రపంచ రాజధానికి ఎన్ని లక్షల ఎకరాలు కావాలి..? గుంటూరు జిల్లా సరిపోతుందా.. అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రశ్నించారు. లక్షో, రెండు లక్షల ఎకరాలో కావాలని చంద్రబాబు కొత్త రాగం ఆలపిస్తున్నారని, ఇది చాలా ప్రమాదకరమన్నారు. సిపిఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు గుంటూరు నుంచి తుళ్లూరు వరకు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. తుళ్లూరు గ్రంధాలయం సెంటర్లో ముప్పాళ్ల మాట్లాడుతు 33 వేల ఎకరాలలో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మిస్తామని చెప్పిన మాట తప్పి మాట్లాడటం రైతులను దగా, మోసం చేయడమే నని అన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేసేందుకు భూ బ్యాంక్ ఏర్పాటు చేసుకొని మొదటి విడత, ఐదో విడత అంటూ సత్తెనపల్లి వరకు భూములు తీసుకోవాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. ఎంతో ప్రేమగా 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులు, వారి పిల్లలే శపించే ప్రమాదాన్ని చంద్రబాబు గుర్తించాలన్నారు. భూములిచ్చిన రైతుల ఆకాంక్షలను నెరవేర్చకుండా మరో చోట భూములు తీసుకొని ఆ ప్రాంత రైతుల బిడ్డలను అనాధలకు చేయొద్దని అన్నారు. రైతుల నుంచి భూములు తీసుకొని కార్పొరేట్లకు కట్టబెట్టడం లాంటి సంకేతాలు రావడం రాష్ట్ర ప్రయోజనాలకు మంచిది కాదన్నారు. అవసరమైన మేరకు కాకుండా అదనపు భూములు తీసుకుంటే సిపిఐ ప్రత్యక్ష పోరాటానికి దిగుతుందని హెచ్చరించారు. రాజధాని సమస్యల పరిష్కారం బాధ్యత లను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ కు అప్పజెప్పాక కొన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

రబీపైనే ఆశలు

వ్యవసాయ శాఖ అంచనా. ఇప్పటికి 60,750 హెక్టార్లలో మినుము వేశారు. సగటున ఎకరాకు 20 కిలోల చొప్పున మొత్తం 26 వేల క్వింటాళ్ల మినుము విత్తనాలు అవసరం కాగా ప్రభుత్వం 404 క్వింటాళ్లు రైతు సేవా కేంద్రాలకు రాయితీపై సరఫరా చేసింది. ఆర్ఎస్‌కెల్లో ప్రభుత్వ ఫౌండేషన్ సీడ్ కిలో రూ. 138కు సేకరించినట్లు చెబుతూ 30 శాతం రూ.41.40 సబ్సిడీ పోను రైతులకు రూ.96.60కు విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో మినుము విత్తనాల ధర కిలో రూ.72 నుంచి రూ.80కు మాత్రమే ఉన్నాయి. దీంతో అత్యధిక సంఖ్యలో రైతులు మార్కెట్‌లో విత్తనాలను కొనుగోలు చేశారు. పెసలు కిలోకు రూ.40.50 సబ్సిడీపై రూ.94.50కు ప్రభుత్వం ఆర్ఎస్‌కెలకు 21 క్వింటాళ్లు సరఫరా చేసింది.

385 రోజులుగా సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి: చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 385 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను కార్మికుల నాయకుడు కె.స్టీవెన్, మొలక శారదా, వి.లక్ష్మి,, రిబ్కా, సువర్ణకుమారి ప్రారంభించారు. దీక్షల్లో వైసాంబశివ రావు, రమాదేవి, ఈదులమూడి శారమ్మ, షేక్ ఇమాంబి, మల్లె శివకుమారి కూర్చున్నారు. కార్యక్రమంలో సుభాని, అంకయ్య, తుపాకుల నాగేశ్వరావు, పిచ్చయ్య, యాహిషువా, ఏసోబు, ఆదినారాయణ, ఇశ్రాయిల్, మాణిక్యారావు, గురవయ్య, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I PUVVADA PEDA BABU (Old Name) S/o PUVVADA BABU RAO Resident of D.No 3/174, Telaprolu Village, Unguturu Mandal, Krishna District, Andhra Pradesh-521109.

I have Changed my name as **PUVVADA PEDDA BABU** (New Name) S/o PUVVADA BABU RAO, Hereafter my Name is known as **PUVVADA PEDDA BABU** (New Name) S/o PUVVADA BABU RAO.

CHANGE OF NAME

I, **SYED JALEEL PASAH KHADRI** (Old name), S/o: Aleesha Khadri, D.No. 74-27/2/2, Nejaji Road, Ayyappa Nagar, Patamata, Vijayawada (Urban), N.T.R. Dist, Andhra Pradesh-520010.

I have changed my name as **SYED JALEEL PASHA KHADRI** (New name). S/o: Aleesha Khadri, Hereafter Be Called Known as **SYED JALEEL PASHA KHADRI** (New name).

IN THE HONOURABLE COURT OF THE MACT CUM VTH ADDITIONAL DISTRICT JUDGE, VIZIANAGARAM
M.V.O.P. 419/ 2025

Between:
Mukku Santhosh .....Petitioner
And
Merugumala Nancharaiah and others ......Respondents

R-1. Merugumala Nancharaiah, S/o Veeramalleswara Rao, aged 50 years, Driver of the Bus bearing No. AR 02 4091, Drondulavari veedhi, Gudivada Town, Krishna district.

NOTICE

Please take notice that the above MVOP was filed by the Petitioner for grant of Compensation against the respondents which stands posted to **09.01.2026** for your appearance, before the above Honourable Court either personally or through an Advocate duly authorized by you (i.e., R-1.Merugumala Nancharaiah), if you fails appeared before the above Court on **09.01.2026 at 10.30 A.M,** the above matter will be decided ex-parte as per the material available on record.

Hence this notice.

SRI P.JANARDHANA RAO
Advocate for the Petitioner.
Vizianagaram

మహారాజశ్రీ నందిగామ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.297/2022

Between:-
తుమ్మపుడి వెంకట రమణ ... వాది
And
మందా అవ్వమ్మ ... ప్రతివాది

పైనెంబరు దావాలో ప్రతివాది మందా అవ్వమ్మ, భర్త వేణు,30 సం..లు, డోర్ నెం. 4-63, కేతనకొండ గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం అను వారికి దావా సమన్లు ఎన్ని పర్యాయములు పంపినను పుచ్చుకొన కుండా ఉద్దేశ్య పూర్వకముగా త్రిప్పిపంపుచున్నందున శ్రీ కోర్టు వారు పత్రిక ప్రకటన ద్వారా దావా సమన్లు పంపవలసినదిగా ఉత్తర్వులు యిచ్చి యున్నారు. కావున పై దావాలోని ప్రతివాది మందా అవ్వమ్మ ది. 7-1-2026 ఉదయం గం. 10.30ని.లకు శ్రీ కోర్టు వారి ఏదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించబడునని ఇందు మూలంగా తెలియ జేయటమైనది.

యర్రంరెడ్డి బాబురావు, న్యాయవాది,
నందిగామ **నందిగామ, ఎన్టీఆర్ జిల్లా**
ది. 18/12/2025 **సెల్. 9440761334..**

IN THE COURT OF THE HON'BLE ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT :: GUDIVADA
I.A No. 218/2024 In O.S No.295/2024

Between:
Cheeli Ravi Kumar ... Petitioner/Plainttif
And
Alapati Srinivasa Rao and 2 others .... Respondents/Defendents

To;
D1: Alapati Srinivasa Rao S/o Late Alapati Koteswara Rao R/o D.No.18-4 39-1, Railpeta, Gudivada, Krishna dist. (Respondents/Defendent 1)
D3: Puvvada Lakshmi W/o Puvvada Prasad, R/o D.No.18-4 39-1, Railpeta, Gudivada, Krishna dist. (Respondents/Defendent 3)

పై నెంబరు I.A లోను మరియు దావాలోను 1వ రెస్పాండెంట్/1వ ప్రతివాది మరియు 3వ రెస్పాండెంట్/ 3వ ప్రతివాదికి I.A నోటిసు మరియు దావా సమన్లు అమలు నిమిత్తం ది 31-12-2025న వాయిదా వేసినారు. కావున సదరు 1వ రెస్పాండెంట్/1వ ప్రతివాది మరియు 3వ రెస్పాండెంట్/ 3వ ప్రతివాది వాయిదా రోజు ఉదయం 10:30 ని॥లకు స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో I.A మరియు దావా మీ పరోక్షములో తీర్మానించబడునని ఇందుములముగా తెలియజేయడ మైనది.

వాయిదా తేది: 31-12-2025,

మండవ రాజేష్
గుడివాడ, **పిటీషనర్/వాది తరుపు న్యాయవాది**
24-12-2025 **సెల్ నెం: 9849065276**

IN THE COURT OF HON'BLE II ADDL DISTRICT JUDGE COURT AT :: VIJAYAWADA
MVOP NO.329/2024

Between:
Shaik Reshma and 3 Others .. Petitioners
And
P. Venkata Sai and 2 Others .... Respondents

To:
2nd Respondent Gelli. Gopinath S/o Narasimha Murty Hindu, Aged about 38 Yrs, Dr.no.77-59-8, Under Karakatta, Gollapudi Village, Vijayawada Rural (M), NTR District. 521125.

పై నెంబరు MVOP కేసులో పిటిషనర్స్ 1 టు 4 అనువారు 1,2,3 రెస్పాండెంట్స్ పై నష్టపరిహారం కోరుతూ పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. సదర పిటీషన్ లో 2వ రెస్పాండెంట్ నకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున 2వ రెస్పాండెంట్ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.20-01-2026 కు వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం 10:30 కు మీరు ప్రత్యక్షంగా గాని, వకీల్ ద్వారా గాని, హాజరుకావలెను. అట్లు హాజరు కానిచో, సదరు కేసు మీ పరోక్ష ముందు తీర్మానించదని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా ది.26-01-2026.

P. Kondala Rao, Advocate
Flat No.201, Kaveri Block,
Ammapada Appartment,
Bhavanipuram, Vijayawada-12.
Ph No: 9490754422

విజయవాడ,
తేది :23-12-2025.

మోడల్ పేపర్లు అందిస్తున్న దృశ్యం

విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : యుటిఎఫ్ ఆధ్వర్యంలో 36 సంవత్సరాల నుండి సుదీర్ఘ అనుభవం గల ఉపాధ్యాయులచే రచిస్తున్న యుటిఎఫ్ ఎస్ఎస్‌సి మోడల్ పేపర్స్‌ను రిటైర్డ్ బ్రేక్ ఇన్స్పెక్టర్ నరసింహారావు ఆధ్వర్యంలో ఈడుపుగల్లు, కంకిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 75 మందికి ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతిలో 500 పైన మంచి మార్కులు తెచ్చుకొని స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు 5,116 రూపాయలు బహుమతిగా అందజేస్తామని తెలిపారు. రిటైర్ట్ ఎంఇఒ, ప్రస్తుతం ఉయ్యూరు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి కెవి విశ్వమోహన్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ కుమార్, ప్రధానోపాధ్యాయులు పద్మావతి, కంకిపాడు మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి.శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థులు శ్యామ్ సుందర్, విజయకుమార్ పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

నూతన బస్టాండ్ భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - గుడివాడ : ప్రయాణికులు, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఏపీఎస్ఆర్టీసీను తిరుగులేని స్థాయిలో నిలుపుతామని ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ నూతన భవన శంకుస్థాపన రూ.6 కోట్ల నిధుల అంచనాలతో నిర్మించనున్న బస్టాండ్ నూతన భవన నిర్మాణ పనుల శిలాఫలకాన్ని రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములతో కలిసి కొనకళ్ళ నారాయణరావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ మోడల్ బస్టాండ్‌గా గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ ను అభివృద్ధి చేస్తామన్నారు. ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఈ.డి విజయరత్నం, ఈఈ రాజశేఖర్, డి.ఈ కేశవరావు, గుడివాడ డిపో మేనేజర్ సునీల్ కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని 104 ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఏపీ 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వి ఆర్ ఫణి కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 104 వాహనాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫణికుమార్ మాట్లాడుతూ భవ్య యాజమాన్యం 104 ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేస్తోందన్నారు. ప్రజలకు అందించాల్సిన మందులను 104 వాహనాల్లో తగినంతగా సరఫరా చేయడం లేదని దీనివల్ల చాలా ప్రాంతాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగేఉద్యోగులపై తీవ్ర పని ఒత్తిడి పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యంతో పలుమార్లు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్డెక్కాల్సి వచ్చిందన్నారు. డిసెంబర్ 19 నుంచి 23 వరకు ముందస్తు నోటీసులు జారీ చేసి వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టామని, ఇకనైనా సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.వీరి ధర్నాకు సిఐటియు జిల్లా కార్యదర్శి బూర సుబ్రమణ్యం మద్దతు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డి కె.బాలాజీ కి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో జిల్లా అధ్యక్షులు ఎ. మురళీకృష్ణ, కార్యదర్శి డి. వినయ్, కోశాధికారి బి. సుబ్బారావు, ఎస్. వెంకట తేజ,పలువురు 104 ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల సెమీక్రిస్మస్ వేడుకలు

చల్లపల్లిలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : అందరితో ప్రేమగా ఉంటూ దయ జాలి కలిగి ఉండటమే నిజమైన క్రిస్మస్ అని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ వేములపల్లి సురేష్ బాబు అన్నారు. చల్లపల్లిలోని శ్రీ వివేకానంద డిగ్రీ, విజయ జూనియర్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో మంగళ వారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుతగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు, అలరించాయి. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెమ్మ సాని రమేష్ బాబు, కళాశాలల సెక్రటరీ కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్ , జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ రహీం , అధ్యాపక బృందం కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాశక్తి-గన్నవరం - (బాపులపాడు) : బాపులపాడు మండలం వీరవల్లి పంచాయతీలోని నారాయణపురంలో, తెలుగుదేశం పార్టీ నాయకుడు కలపాల శ్రీధర్ (రాజాబాబు) ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. టీడీపీ నాయకుడు యార్లగడ్డ సతీష్, గుండవనేని ఉమా వరప్రసాద్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, సాయికళ్యాణి, గ్రామ సర్పంచ్ పిల్లా అనిత రామారావు, ఎ సూర్యనారాయణ, వీరవల్లి పిఏసీఎస్ చైర్మన్ కలపాల నాని బాబులు పాల్గొన్నారు. క్రిస్మస్ సంద ర్భంగా లంబాడీపేట, నారాయణపురం గ్రామాల నుంచి వచ్చిన 315 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ప్రజాశక్తి - గుడివాడ : క్రీస్తు దేవుని కృపతో సర్వమానవాళి సుఖసంతోషాలతో జీవించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ఏలూరు రోడ్డులోని వికేఆర్, వి.ఎన్.బి ఆడిటోరియం ప్రాంగణంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లుతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దంపతులు సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. దైవ సేవకులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ లైఫ్ గ్రౌండ్స్ ఆవరణలో మంగళవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కృష్ణాజిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు, యేసే జవాబు పరిచర్యలు పాస్టర్ వి.పరిశుద్ధరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి సందేశం ఇచ్చారు.

99.08 శాతం పల్స్‌పోలియో

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం మంగళవారంతో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కె. ప్రేమ్ చంద్ తెలిపారు. 'చిన్నారుల భవిష్యత్తుకు రెండే చుక్కలు' నినాదంతో మూడు రోజులపాటు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని ఐదేళ్లలోపు మొత్తం 1,45,588 మంది చిన్నారులు ఉన్నారని తెలిపారు. మొదటి రెండు రోజుల్లో 1,37,235 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వెల్లడించారు. మంగళవారం చివరి రోజున 7,014 మంది చిన్నారులకు పోలియో డోసులు వేయడంతో మొత్తం 99.08 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. ఈ ఫలితంతో రాష్ట్ర స్థాయిలో కృష్ణాజిల్లా తొలి స్థానంలో నిలిచిందని డాక్టర్ ప్రేమ్ చంద్ పేర్కొన్నారు.

బి. ఫార్మసీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ కూన రాంజీ ఆదేశాల మేరకు కృష్ణా విశ్వవిద్యా లయం ఆధ్వ ర్యంలో నిర్వహించిన బి. ఫార్మసీ 4, 7 సెమిస్టర్ల రీ-వాల్యుయేషన్ ఫలితాలు మంగళవారం విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.పి. వీరబ్రహ్మచారి తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను కృష్ణా విశ్వవిద్యాలయ అధికారిక వెబ్సైట్ ద్వారా పరిశీలించుకోవచ్చని వారు సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ/చల్లపల్లి : చల్లపల్లి మండలం కొత్త మాజేరు చెక్ పోస్ట్ సమీపంలో 216 ఏ జాతీయ రహదారిపై మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో పులిగడ్డ పంచాయతీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న చెన్ను రాఘవ (25), అటెండర్ గా పని చేస్తున్న చిరివేళ్ళ భాగ్యరావు (35)మృతి చెందారు. వీరి ఇరువురు మచిలీపట్నం వెళ్లి తిరిగి వస్తుండగా గుడివాడకు చెందిన షిఫ్ట్ డిజైర్ కారు మోపిదేవి నుండి బందరు వైపు వస్తూ ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును తప్పించి వెనక ద్విచక్ర వాహనంపై వస్తున్న వీరిని వేగంగా ఢీకొనడంతో వాహనం ఢీకొంది. భాగ్యరావుకు తీవ్ర గాయాలకు పాలై సంఘటన స్థలంలోనే మృతిచెందగా, రాఘవ చెయ్యి విరిగిపోవడంతో కాళ్లకు కూడా తీవ్ర గాయాలు గురికాగా అతనిని హుటాహుటిన బందరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, అక్కడనుండి మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించగా అక్కడ మరణించినట్లు బంధువులు తెలిపారు. కాగా మరణించిన భాగ్య రావు స్వగ్రామం కోడూరు మండలం పిట్టలంక గ్రామం కాగా, రెండు నెలల క్రితం భాగ్యరావుకు వివాహమయ్యింది. రాఘవ అవనిగడ్డ మండలం పులిగడ్డ గ్రామానికి చెందిన యువకుడు. వీరి ఇరువురి మృతితో వారి స్వగ్రా మాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా భాగ్యరావు మృతదేహాన్ని అవనిగడ్డ ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ మేరకు చల్లపల్లి ఎస్ఐ డివై దాస్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు : ఎడిఎ

ప్రజాశక్తి-చల్లపల్లి : ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసిన కొనుగోలుదారులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని ఎడిఎ ఎస్ శ్యామలాంబ వ్యాపారస్తులకు సూచించారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం రైతు సేవా కేంద్రంలో మంగళవారం ఎరువులు పురుగు మందుల డీలర్లు, పిఏసిఎస్ సీఈఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన ఎరువులు,పురుగు మందులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని అన్నారు. ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా ఉత్తమ రైతు వీరమాచనేని భవాని ప్రసాదును ఘనంగా సత్కరించారు. మండల వ్యవసాయ అధికారి కె.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీలర్లు, పిఏసిఎస్ సీఈవోలు, విఏఏలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని బడేవారిపాలెం గ్రామానికి చెందిన బడే పిచ్చేశ్వరరావు గత కొద్దిరోజులు కిందట విద్యుత్ షాక్‌తో మరణించగా వారి కుటుంబ సభ్యులను కోడూరు మండల వైఎస్ఆర్‌పి నేతలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ వైసీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, వైసీపీ రాష్ట్ర రైతు నాయకులు కొండవీటి వీర వెంకట నారాయణరావు, ఎంపిటిసి బడే హేమగంగాధర్ రావు, అవనిగడ్డ నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న ప్రసాద్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

సిఐటియు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అవనిగడ్డ ఎన్జీవో హోం వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు. మంగళవారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు కొల్లాటి శ్రీనివాసరావు హాజరయ్యారు. మహాసభలను ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరిముల్లా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాలాబత్తిన మోహన్ రావు, సిఐటియు అవనిగడ్డ మండల నాయకులు, ఎస్. అర్జున్ రావు, కోపనాతి తాతయ్య, వై. శ్రీనివాసరావు, అవనిగడ్డ మండల నాయకులు గోరిపర్తి. శ్రీనివాసరావు, రమాదేవి, అంకారావు, రేఖ తదితరులు పాల్గొన్నారు.ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు బస్టాండ్ వెనుక గల మండేపూడి నాగభూషణం రెడ్డి శ్రామిక భవనంలో సిఐటియు అఖిల భారత మహాసభ పోస్టర్లను ప్రజాసంఘాల నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. ఈనెల డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటి యు అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం కంకిపాడు మండల కార్యదర్శి టి నరేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కంకిపాడు మండల అధ్యక్ష కార్యదర్శులు పి దుర్గాప్రసాద్, వి శివశంకర్,ఆశ వర్కర్స్ జిల్లా కార్యదర్శి జి కుమారి వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షులు పి నాగేశ్వరరావు, వజాసంఘాల నాయకులు శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

అవనిగడ్డలో పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

పివి నరసింహారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతిని అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం వంతెన సెంటర్లోని మండలి వెంకటకృష్ణారావు విగ్రహం వద్ద పీవీ నరసింహారావు విగ్రహానికి ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుజాతికి ఔన్నత్యం తెచ్చిన మహనీయుడు పీవీ నరసింహారావు అని కొనియాడారు. జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, అశ్వరావు పాలెం సర్పంచ్ పాండ్రాజు లంకమ్మ ప్రసాద్, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పిఏసిఎస్ చైర్మన్లు ఎలవర్తి చిన్న, పాల్గొన్నారు.

శ్రీ గౌతమ్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : చిట్టి నగర్ లోని శ్రీ గౌతమి విద్యాసంస్థల్లో క్రిస్మస్ పురస్కరించుకొని సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న శ్రీ గౌతమ్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్ సూర్యారావు మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి మార్గాన్ని ఉపదేశించిన మహానుభావుడు జీసస్ అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ వేషధారణలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సెమీ క్రిస్మస్ వేడుకలలో శ్రీ గౌతమ్ విద్యాసంస్థల స్కూల్ ప్రిన్సిపల్ తులసి, క్యాంపస్ ఇన్చార్జి శ్రీదేవి, ఉపాధ్యాయులు పూర్ణిమ, హరీషా, రాజశ్రీ, ఆష తోపాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళా పాడి రైతులకు సన్మానం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : కృష్ణా మిల్క్ యూనియన్ ప్రాంగణంలో జాతీయ రైతు దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళా పాడి రైతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, మంగళాపురం మహిళా సంఘ అధ్యక్షురాలు ఎస్.నాగేంద్రమ్మ, పాడి రైతులు కె.కనకదుర్గ, జె.భవాని, కె.నాగమణిలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ పాడి రంగంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, వారి నిరంతర కషి వల్లే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. పాడి రైతులు సమితి అందిస్తున్న సాంకేతిక వనరులు, పశు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా వినియోగించుకుని తమ ఆదాయాన్ని మరింత పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమితి మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, సమితి బోర్డ్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ పాల్గొన్నారు.

చీరలు, తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడసిటీ : తెలుగుదేశం పార్టీ 39వ డివిజన్ మాజీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్చార్జ్ రేగళ్ల లక్ష్మణరావు జన్మదినం సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలోని నాలుగు స్థంభాల సెంటర్ వద్ద సిమెంట్ రోడ్డులో మంగళవారం ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ హాజరై మున్సిపల్ మహిళా కార్మికులకు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. లక్ష్మణరావు టిడిపి కోసం కష్టపడి పనిచేసే నిజాయితీ గల కార్యకర్త అని, ఆయన జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమలు చేయటం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న , మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సోలంకి రాజు, మాజీ ఫ్లోర్ లీడర్ జి.హరిబాబు, మాజీ కార్పొరేటర్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : ఫెవిక్రిట్, గాయత్రీ ఆర్ట్స్ ఆధ్వర్యంలో మహిళలు రూపొందించిన ఆర్ట్స్, ఫ్యాబ్రిక్ పెయిటింగ్ లను మంగళవారం భవానీపురం సుబ్బారాయుడు వీధిలో ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని మహిళలు రూపొందించిన ఆర్ట్స్, ఫాబ్రిక్ పెయిటింగ్ లను ఆసక్తి గా తిలకించారు . కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ఆయన సర్టిఫికెట్లను అందజేశారు. ఆర్ట్స్, ఫాబ్రిక్ పెయిటింగ్ లలో మహిళలకు ఉచిత శిక్షణ ద్వారా వారి అభ్యున్నతికి క షి చేస్తున్న ఫెవిక్రిట్, గాయత్రీ ఆర్ట్స్ నిర్వాహకులను వెలంపల్లి ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో 42 వ డివిజన్ కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామ్మర్స్ మాజీ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు తదితరులు పాల్గొన్నారు.

నగర సుందరీకరణకు చర్యలు

- **వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర**

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరంలో పచ్చదనం- పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ...ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తున్నట్లు వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉద్యానవన, ప్రజారోగ్యం, ఇంజనీరింగ్ శాఖాధిపతులు, అధికారులు, సిబ్బందితో కమిషనర్ మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... బందర్ రోడ్‌లో జరుగుతున్న సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని ఉద్యానవనం, ఇంజినీరింగ్ విభాగాల ఉన్నతాధికారులను ఆదేశించారు. ఉద్యానవన అధికారులు సుందరీకరణలో భాగంగా మొక్కలు నాటేసమయంలో రోడ్డుపైన పడుతున్న మట్టిని వెంటనే తొలగించాలని కోరారు. ప్రస్తుతం నగరంలో ఎంజీ రోడ్డులోని సెంట్రల్ డివైడర్ సుందరీకరణ పనులు జరుగుతున్నాయని, వివిధ రంగుల బోగన్ విల్లా మొక్కలను నాటడం జరుగుతుందని అన్నారు. బెంజ్ సర్కిల్ నుండి పోలీస్ కంట్రోల్ రూమ్ వరకు ఉన్న డివైడర్ల మధ్యలో సుమారు 550 వరకు రంగు రంగుల బోగన్ విల్లా నాటడం ద్వారా నగర అందం, సుందరీకరణకు ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. అయోధ్య

నగర్‌లోని అల్లూరి సీతారామరాజు పార్క్, ఎల్ బి ఎస్ నగర్ లోని వికలాంగుల హాస్టల్ పార్క్, హనుమాన్ పేటలో చిత్తూరు విశ్వేశ్వరయ్య పార్క్, వెటర్నరీ కాలనీలో వెటర్నరీ కాలనీ పార్క్, రామవరప్పాడు నుండి ఏలూరు రోడ్డు వెళ్లే దారిలో పోలీస్ ఔట్ పోస్ట్ వద్ద సెంట్రల్ మీడియన్, రమేష్ హాస్పిటల్ వద్దగల నెల్సన్ మండేలా పార్క్, సితార నుండి గొల్లపూడి వెళ్ళు జంక్షన్, స్వాతి రోడ్డు, నందమూరి నగర్, కండ్రిక, నున్న, చిట్టినగర్ డివైడర్ మొదలగు ప్రాంతాలలో పచ్చదనం పెంచి కాలుష్యాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు. మొక్కలను పెంచడమే కాకుండా వాటిని పరిరక్షించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన ఎంఎస్ఇడిసిఎల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

పునరుత్పాదక ఇంధన రంగంలో ఒక గొప్ప విజయంగా, స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎంఎస్ఈడీసీఎల్) కేవలం ఒక నెలలోనే 45,911 సౌర పంపింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించింది అని సంస్థ ప్రతినిధి కె.రాజేష్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ అసాధారణ సాధన ఎంఎస్ఈడీసీఎల్ దూరదృష్టి నాయకత్వానికి, శక్తివంతమైన కార్యనిర్వహణ సామర్థ్యానికి, భారత రైతు సముదాయాన్ని శక్తివంతం చేయాలనే వారి అచంచల నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రతి ఇన్‌స్టాలేషన్‌ను అత్యుత్తమ ఖచ్చితత్వం, క్రమశిక్షణతో కూడిన అమలు, సమన్వయంతో కూడిన జట్టు పనితో పూర్తిచేయడం జరిగిందని తెలిపారు.

ఎఐతో ఆరోగ్య పరిశుభ్రత

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఆరోగ్య సంరక్షణలో సాంకేతికత పాత్ర ఇకపై భవిష్యత్తుకు మాత్రమే పరిమితం కాదని, అది రోగులు ఎలా నిర్ధారణ పొందుతున్నారు. ఎలా సంరక్షణ అందుతోంది అనే విషయాలను తెలుసుకోవచ్చని శామ్‌సంగ్ రీజినల్ ఇంచార్జి ఎస్.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శామ్‌సంగ్ ప్రధాన విద్యా కార్యక్రమమైన సాల్వ్ ఫర్ టుమారో 2025, ఐఐటీ ఢిల్లీ భాగస్వామ్యంతో, ఆరోగ్యం, పరిశుభ్రత, శ్రేయస్సుల భవిష్యత్తు అనే థీమ్ కింద దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులను ఏఐ-ఆధారిత, మానవ కేంద్రిత పరిష్కారాలను రూపొందించేందుకు ప్రోత్సహించిందని తెలిపారు. విజేతలు ఒక లక్ష గ్రాంట్లు, గుడ్‌విల్ అవార్డులు, యంగ్ ఇన్నోవేటర్ అవార్డులు, ఉంటాయని తెలిపారు.

పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలి

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కార్పొరేటర్ బి సత్యబాబు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్ వన్ కార్యాలయంలో వీఎంసి ఈఈ శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. 50వ డివిజన్ అభివృద్ధి పనులలో నెలకొన్న జాప్యాన్ని నివారించాలంటూ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో మంజూరైన నాలుగు రిటైనింగ్ వాల్స్ నిర్మించడం తోపాటుకమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని కోరారు. అదేవిధంగా డివిజన్లో దెబ్బతిన్న రిటైనింగ్ వాల్స్ మరమ్మతులు తోపాటుగా వాటర్ ట్యాంక్ రిపేరు పనులు చేపట్టాలన్నారు. క్వారీ కొండ ప్రాంతానికి ఐరన్ మెష్ రేటింగ్ ఏర్పాటు, సానిటరీ కార్యాలయం అదనపు అంతస్తునిర్మాణం,ఆయుర్వేద ఆసుపత్రి రీ మోడలింగ్, మినీ మార్కెట్ జి ప్లస్ వన్ భవన్, కస్తూరి సీతారామయ్య స్కూల్ కిచెన్ రూమ్, కేటీ రోడ్డు సైడ్ డ్రెన్ వెడల్పు నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిధులు లేమితో కాంట్రాక్టర్లకు

బిల్లులు చెల్లించకపోవడం వల్ల అభివృద్ధి పనులు నత్తనడక నడుస్తున్నాయన్నారు. ఈ విషయమై ఈనెల 10వ తేదీ జరిగిన కౌన్సిల్ సమావేశంలో కూడా తెలియపరచడం జరిగిందని వివరించారు. పెండింగ్ అభివ ద్ధి పనులు విషయమై సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు సత్యబాబు వెల్లడించారు . ఈ సమీక్షలో డి ఈ రమేష్, మాధవి, ఏఇ రాజేష్, మార్క్ హాజరయ్యారు.

ఐబిఎం ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ టెక్నాలజీ సంస్థ ఐబీఎం 2030 నాటికి 50 లక్షల మంది అభ్యాసకులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ ప్రతినిధి ఎస్ఏ.రామరాజు తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఐబీఎం స్కిల్స్ బిల్డ్' ద్వారా ఈ శిక్షణను అందించనున్నామని తెలిపారు. సమానవకాశాలు, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే శ్రామిక శక్తిని నిర్మించడం, అధునాతన డిజిటల్ నైపుణ్యాలను అందరికీఅందుబాటులోకి తేవడం, విద్యార్థులు, అడల్ట్ లెర్నర్స్ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం వంటి ఐబీఎం లక్ష్యాలను ఈ చొరవ ముందుకు తీసుకెళు ందని తెలిపారు.

ఘనంగా రైతు దినోత్సవం

ప్రజాశక్తి-మైలవరం : లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రైతు సేవా కేంద్రం వద్ద ఇద్దరు రైతులను సన్మానించారు. ఇద్దరు రైతులకు దాత గాట్ వైస్ చైర్మన్ లైన్స్ క్లబ్ నందిగామకు చెందిన లయన్ డాక్టర్ ఎర్రమరెడ్డి గాంధీ రైతు దినోత్సవం సందర్భంగా పవర్ స్ప్రేయర్లను ఏడిఏ శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ప్రోగ్రాం కన్వీనర్ జాస్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక, రైతును సన్మానించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో సంధ్యారాణి, లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు చనుమోలు నాగభూషణం, చాంబర్ ఆఫ్

మైలవరంలో రైతులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కామర్స్ మైలవరం అధ్యక్షులు చలువాది మధుసూదన్ రావు, లైన్స్ క్లబ్ సభ్యులు కొల్లి నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరువూరు : లయన్స్ క్లబ్ ఆఫ్ తిరువూరు ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం మండలంలోని అక్క పాలెంలో ఘనంగా జరిగింది. మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా జాతీయ రైతు దినోత్సవాన్ని లయన్స్ క్లబ్ నాయకులు పొలాల్లోకి వెళ్లి పలువురు రైతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేమూరి రవి కుమార్, లయన్స్ అధ్యక్షులు పివి.రావు, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం, కొమ్మి నేని రాజేష్ ఖన్నా, బొడ్డు ప్రకాశరావు, నాళ్ళా సాయి ప్రసాద్, నాగుబండి ప్రకాశరావు, చలమా ల శంకరరావు,కోరుకొండ గంగాధరరావు, నంబూరు అశోక్ పాల్గొన్నారు.

తిరువూరులో రైతులను సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు

తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో డేటా సైన్స్ (డీఎస్) విభాగం, ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం డీప్ లెర్నింగ్ అంశంపై ఒక అతిథి ఉపన్యాస చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ ఈదర శ్రీనివాసరెడ్డి హాజరై డీప్ లెర్నింగ్ ప్రాథమిక సూత్రాలు, ఆధునిక అనువర్తనాలు, కత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ రంగాలలో దాని ప్రాముఖ్యతను విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. డీప్ లెర్నింగ్ ద్వారా పరిశ్రమలు, పరిశోధ న రంగాలలో కలుగుతున్న మార్పులు, రియల్- వరల్డ్ అప్లికేషన్స్, భవిష్యత్ ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు విలువైన అవగాహన అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కరస్పాం డెంట్ పోట్రు నాగేశ్వ రరావు, సెక్రెటరీ ఊటు కూరు సుబ్రహ్మణ్యం, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ముత్యాల కిషోర్ బాబు, ప్రిన్సిపల్ డాక్రంటర్ గా నాగేంద్రబాబు, డీన్ అకాడమిక్స్ కె. కిరణ్ కుమార్, విభాగాధిపతి కె.దుర్గా చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవిశ్వశాంతిలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : అన్నిదానాలలో రక్తదానం గొప్పదని, రక్తదానం చేసి మరొకరి ప్రాణం కాపాడినవారవు తారని శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల డైరెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎక్స్ అఫిషియో మెంబర్ మాదల సూర్యశేఖర్ అన్నారు. శ్రీవిశ్వశాంతి స్కూల్ ఆవరణలో మంగళవారం డాక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ మచిలీపట్నం సిబ్బంది ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని సూర్యశేఖర్ ప్రారంభించారు. శిబిరంలో 25 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది రక్తదానం చేయగా వారికి హెచ్ఎఫ్సీ బ్యాంక్ తరపున లంచ్‌బాక్సులు అందచేశారు. రక్తదాతలను సూర్యశేఖర్, హెచ్ఎఫ్సీ బ్యాంకు ప్రతినిది ప్రవీణ్ అభినందించారు. స్యూర్యశేఖర్, ప్రవీణ్ను రెడ్ క్రాస్ సెక్రటరీ శంకర్నాథ్ సత్కరించారు. జిల్లా కోర్డినేటర్ హరికష్ణ, విద్యాసంస్థల సిబ్బంది పాల్గొని సేవలందించారు.

ఆరోగ్య సేవలు మరింత మెరుగుపర్చాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-మోపిదేవి : మండల పరిధిలోని పెద్దకళ్ళేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా.పి. యుగంధర్ సోమవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా అవుట్ పేషెంట్ సేవలు, ప్రయోగశాల (ల్యాబ్), ఫార్మసీ, ప్రసవ గది వంటి విభాగాలను పరిశీలించారు. ఈసందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రెండు ప్రసవాలు జరిగినట్లు డాక్టర్లు వివరించగా ప్రసవ సేవలను మరింత మెరుగుపరచాలని, మొత్తం ఆరోగ్య సేవల నాణ్యతను ఇంకా పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

నర్సింగ్ హెూమ్ తనిఖీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ లోని హరిత నర్సింగ్ హెూమ్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. యుగంధర్ మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న స్కానింగ్ పరీక్షలు, రికార్డులు వివరాలు డెలివరీ లు తదితర అంశాలపై విచారణ చేశారు. స్కానింగ్ సెంటర్లో ఉన్న లోటుబాటులను గుర్తించి నిబంధనల ప్రకారం అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా అధికారులు ఎస్. ఆనంద్ మణికుమార్, స్థానిక పర్యవేక్షకులు కె. తారక రామారావు ఉన్నారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా స్థానిక ఒకటో వార్డులోని ఎస్సీ కాలనీలో పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతున్న గృహ దర్శనాలు తీరును తనిఖీ చేశారు. ఏఎన్ఎం లకు సూపర్వైజర్లకు ఈ సందర్భంగా తగు సూచనలు చేశారు.

ఎఎన్ఎం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పామర్రు : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ డెమోక్రటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో డివిజన్ పరిధిలో జరిగిన ఆటల పోటీలలో పామర్రు ఏఎన్ఎం స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. 200 మీటర్ల బాలికల పరుగు పందెంలో ఇ.లక్ష్మీ మొదటి స్థానంలో, వహీదున్నేసా 2వ స్థానంలో గెలుపొందారు. 100 మీటర్ల పరుగు పందెంలో బి శ్రీలక్ష్మి మొదటి స్థానం, బాలుర విభాగం ధనుష్ 100 మీటర్ల పరుగు పందెంలో రెండో స్థానం,200 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానాన్ని సాధించాడు. గన్ని బ్యాగ్స్ లో జ్ఞాన కార్తికేయ మూడవ స్థానం. లెమన్ స్పూన్ విభాగంలో లిఖిత మూడవ స్థానం. మిడిల్ అండ్ థైడ్ విభాగంలో మన్విక మొదటి స్థానం శ్రావ్య రెండో స్థానం. స్లో సైక్లింగ్ బాలికల విభాగంలో కప్సీ మూడో స్థానం. కోకో తదితర ఆటల పోటీలలో మొత్తం 39 మెమొంటోలు, ప్రశంసా పత్రాలు పొందారు. విజేతలైన విద్యార్థులను హైస్కూల్ కరస్పాండెంట్ ఏ.పూర్ణచంద్రారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసన్నకుమార్, రఘు, హెచ్ఎం శామ్యూల్ అధ్యాపకు సిబ్బంది అభినందించారు.

శాశ్వత బ్రిడ్జి నిర్మించాలని ధర్నా

ప్రజాశక్తి-గన్నవరం - (హనుమాన్ జంక్షన్) : మచిలీపట్నం-కల్లూరు నేషనల్ హైవేలోని హనుమాన్ జంక్షన్ వద్ద, నూజివీడు రైల్వే స్టేషన్ దగ్గర బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ బ్రిడ్జిపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి పవన్ కుమార్ మాట్లాడుతూ బ్రిడ్జి వద్ద ఉన్న గోతుల కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు ప్రజా ప్రతినిధులు లేదా ప్రభుత్వ అధికారులు ఎవరూ పట్టించుకోలేదని విమర్శించారు. వీటి వల్ల కార్మికులు ప్రాణాలను సైతం కోల్పోయారని, మరి కొంతమంది వికలాంగులుగా మారి

ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

జీవనోపాధి కోల్పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బేత శ్రీనివాసరావు, నల్లి ఆంజనేయులు, రాజనాల సురేష్, రాము, శ్రీనులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మహ్మద్ అబ్దుల్ బారీ, సయ్యద్ జానీ, బాషా, రఫీ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల అనుమతులు మంజూరు చేసి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని మీకోసం సమావేశ హాలులో జిల్లా పరిశ్రమల, పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించి వివిధ అంశాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సింగిల్ డెస్క్ పాలసీ కింద పరిశ్రమలు నెలకొల్పేందుకు 1496 దరఖాస్తులు రాగా అందులో 1217 ఆమోదించారని ఒకటే తిరస్కరించారని, ఇంకనూ 278 దరఖాస్తులు అపరిస్కృతంగా ఉన్నాయన్నారు. అందులో ప్రధానంగా తూనికలు కొలతల శాఖలో అత్యధికంగా 245 ఉన్నాయని, కాలుష్య నియంత్రణ మండలి లో 16, ఉన్నాయని, ఏపీఐఐసీలో 9 ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించి అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 2036 దరఖాస్తులు అందగా ఇప్పటివరకు 790 దరఖాస్తులకు ఆర్థిక సహాయం మంజూరు చేశారని, మిగిలిన దరఖాస్తులను కూడా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు .ర్యాంపు కార్యశాలల పైన కూడా ప్రత్యేక దష్టి సారించి నిర్ణీత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. పీఎంఈజీపి పథకం కింద ఈ సంవత్సరం 162 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు కేవలం 43 యూనిట్లకు మాత్రమే బ్యాంకులు ఆర్థిక సహాయం మంజూరు చేయడం సరైనది కాదని స్పష్టం చేస్తూ ఇకనైనా వేగవంతం చేయాలని బ్యాంకర్లకు సూచించారు.ఈ సందర్భంగా మండలి 23 ఎం ఎస్ ఎం ఈ.పరిశ్రమలకు సంబంధించి 88.16 లక్షల రూపాయలను పెట్టుబడి రాయితీ, తిరిగి చెల్లింపు వడ్డీ రాయితీ, తిరిగి చెల్లింపు విద్యుత్తు రాయితీల కింద ప్రోత్సాహకాలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంజూరు చేసింది. ఈ సమావేశంలో డిఐసి జిఎం ఆర్ వెంకటరావు డిఆర్డిఏ పిడి హరినాథ్ ఏపీఐఐసీ జెడ్ ఎం బాబ్జి బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర బాబు, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ వెంకటేశ్వరరావు జిల్లా ఉద్యాన అధికారి జె జ్యోతి, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజరుపై ఎంఎల్ఏ ఆగ్రహం

ప్రజాశక్తి-ఘంటసాల : రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ అహర్నిశలు కృషి చేస్తుంటే, క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంపై అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. మంగళవారం ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం లో నిర్వహించిన జాతీయ రైతు దినోత్సవ వేడుకలకు స్థానిక మండల వ్యవసాయ అధికారులు, సిబ్బంది గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆదర్శ రైతులను సన్మానించి, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ డీ.సుధారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టీడీపీ మండల అధ్యక్షులు, మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబు,

మాట్లాడుతున్న బుద్ధప్రసాద్

జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ ల్గొన్నారు.

పలువురు రైతులకు సత్కారం

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం కాజ గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు పేకేటి సీతారామిరెడ్డిని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ సత్కరించారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాలలో నిర్వహించి ఈకార్యక్రమంలో రైతులను సత్కరించారు. సీతారామిరెడ్డి తోపాటు మొవ్వకు చెందిన మండవ రత్నగిరి రావు (పిఎసిఎస్ అధ్యక్షులు), మండల కోటేశ్వరరావు (ఎంపీసీఎస్ అధ్యక్షులు), ఉప్పల బసవరావు (గూడపాడు రైతు) లను కూడా సత్కరించారు.

ముగిసిన క్రీడా సంబరాలు

ప్రజాశక్తి - గుడివాడ : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమొక్రటిక్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో మెగా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ క్రీడా సంబరాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అప్సా డెమొక్రటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొల్లపూడి మోహన్‌రావు, జిల్లా అధ్యక్షులు పుట్టి రామచంద్రశేఖర్, అధ్యక్షులు అర్జా ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మినేని సాంబశివరావులు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియంలో గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడ, మండలాల నుండి 32 ప్రైవేట్ పాఠశాలలు, 1500 విద్యార్థిని విద్యార్థులు, 40 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనగా 48 రకాల

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ఈవెంట్స్ నిర్వహించి 444 బహుమతులు, రెండువేల పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ లంక దాసరిప్రసాదరావు, ఉషోదయ రఫీ, బొప్పన విజయభాస్కర్, సెక్రటరీ లింగమనేని జగదీష్, కోశాధికారి లంకపల్లి శ్రీనివాస్, స్పోర్ట్స్ చైర్మన్ నిమ్మగడ్డ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యాలయ' విద్యార్థికి పురస్కారం

ప్రజాశక్తి - గుడివాడ : శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ ఉపద్రష్ట సత్రంలో నిర్వహించిన జాతీయ స్థాయి కూచిపూడి నృత్యోత్సవం కార్యక్ర మంలో తమ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఈడే సాయి పూజశ్రీ ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆహుతులను ఆకట్టుకుని పలువురి ప్రశంసలు పొందినట్లు విద్యాలయ డైరెక్టర్లు బొప్పన శాంతి, బొప్పన విజయ భాస్కర్‌లు తెలిపారు. మంగళవారం స్థానిక రాజేంద్రన గర్‌లోని విద్యాలయ పాఠశాలలో పూజశ్రీని అభినందిం చారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

కరాటేలో 'కొమ్మారెడ్డి' విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-బంటుమిల్లి : జాతీయ స్థాయి ఓపెన్ కరాటేలో కొమ్మారెడ్డి విద్యార్థి ప్రతిభ కనపర్చారు. ఈనెల 21వ తేదీన సామర్ల కోటలో విక్టరీ షోతోకన్ కరాటే అసోసియేషన్ ఇండియా వారు నిర్వహించిన 4 వ ఇన్విటే షనల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో కొమ్మారెడ్డి విద్యార్థిని పి. యోక్షిత (6 వ తరగతి) 12 సంవత్సరాల కటా విభాగంలో జాతీయస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఈసందర్భంగా విద్యార్థినిని స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ, కరెస్పొండెంట్‌కె. యస్. వి. జి. శోభ, కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య, డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి, కరాటే కోచ్ యస్. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు

రాష్ట్రస్థాయి త్రోబాల్ జట్టుకు మహిళా ఉపాధ్యాయులు ఎంపిక

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మండల మహిళా ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికయ్యారు. గూడూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి మహిళా ఉపాధ్యాయుల త్రోబాల్ పోటీల్లో ఉయ్యూరు మండల జట్టు కెప్టెన్ వి. మాధవీలత సారధ్యంలో మచిలీపట్నం డివిజన్ పెడన మండలం ఉపాధ్యాయుల జట్టుపై విజయం సాధించి అమరావతిలో జనవరిలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల జట్టుకు ఉయ్యూరు డివిజన్ నుండి ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ఉయ్యూరు హైస్కూల్ నుండి వి.మాధవీలత, పి.నాగలక్ష్మి, జి.కనకదుర్గ, ఎంపీపీ స్కూల్ నుండి ఎన్.వీరాంజ ని, కలవపాముల స్కూల్నుండి డి.ఉదయలక్ష్మిఉన్నారు. ఎంపికైన వారిని డీవైఈఓ పద్మారాణి, మండల విద్యాశాఖ అధికారి సుధారాణి, ప్రధానోపాధ్యాయుడు టీవీ నాగేశ్వర రావు, ఎస్ ఎంసీ చైర్మన్ శివసాయి, క్రీడాపోటీల డివిజన్ కోఆర్డినేటర్ కంచర్ల బాలస్వామి, పాఠ శాల సిబ్బంది అభినందించారు.
నోట్ : యాడ్ పర్పస్ ఫొటో పెట్టగలరు...

క్రీడల్లో 'విద్యావికాస్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : క్రీడలలో విద్యావికాస్ చిన్నారుల ప్రతిభ కనబర్చినట్లు విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు తెలిపారు. మంగళవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని విద్యావికాస్ పాఠశాల విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ అప్సా డెమోక్రాటిక్ గుడివాడ డివిజన్ అధ్వర్యంలో నిర్వహించిన 16 క్రీడా అంశాలు నిర్వహించగా తమ పాఠశాలకు చెందిన 10 అంశాలలో 24 మంది విద్యార్థులు బహుమతులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిహెచ్ నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

ప్రజాశక్తి - తిరువూరు : కృత్రిమ కొరత సృష్టించినా, ఎంఆర్‌పి ధరకు మించి అధిక ధరలకు అమ్మినా సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ మండల అధికారిణి(ఈఓ) పి.పద్మ హెచ్చరించారు. ఎరువులు, పురుగు మందుల డీలర్ల సమావేశం మంగళవారం తిరువూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవటమే కాకుండా అటువంటి డీలర్లకు షోకాజు నోటీస్ ఇవ్వడంతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామని చెప్పారు. ప్రతి రోజు వచ్చిన స్టాక్, అమ్మిన ఎరువుల వివరాలు స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఎరువుల అమ్మకాలు ఈ పాస్ ద్వారా మాత్రమే అమ్మాలని, రైతులకు తాము సాగు చేసే విస్తీర్ణం, పంటకు అవసరమైన ఎరువులు మాత్రమే అమ్మాలని సూచించారు. ఇతర రాష్ట్రాల రైతులకు సబ్సిడీ ఎరువులు అమ్మకూడదన్నారు.

ఈనామ్ భూముల సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈనామ్ భూముల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు అమరావతి రాజధాని ప్రాంతం వెలగపూడిలోని సచివాలయంలో రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ (ఐఎఎస్)ని ఎమ్మెల్యే రాజగోపాల్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈనామ్ భూములకు సంబంధించిన రికార్డుల సమస్యలు, పట్టాల జారీ ఆలస్యం కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. రైతులకు న్యాయం జరిగేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి ఈనామ్ భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ సానుకూలంగా స్పందించి విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య శాశ్వత పరిష్కారానికి క షి చేస్తామని హామీ ఇచ్చారు.

యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని గరిక పాడు కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సమన్వ యకర్త డాక్టర్. ఎం. రవి కిషోర్, వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. బి. వెంకటేశ్వర్లు, ఏ.రామ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాట్లాడుతూ రైతు అభ్యున్నతికి కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను, రైతుల అభ్యున్నతి, వ్యవసాయ కూలీల జీవనోపాధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న జి రామ్ జి కార్యక్రమం ఆవశ్యకత రైతులకు వివరించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రబీ, వివిధ పంటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఆదర్శ రైతులను సన్మానించారు.

పసుపు సాగుపై రైతుల్లో ఆసక్తి

ప్రజాశక్తి-వత్సవాయి : మండలంలోని పలువురు రైతులు పంటల మార్పిడిపై దృష్టిసారిస్తున్నారు. నల్లి ప్రభావంతో రైతులు అప్పుల్లో కూలిపోయి తేరుకోలేక పోతున్నారు. దీంతో వాణిజ్య పంటలపై దృష్టి సారిస్తున్నారు. శతాబ్దాలుగా వత్సవాయి మండలంలో పత్తి, మిర్చి పంటలతో పాటు వరి పంటను మాత్రమే సాగు చేసేవారు. కానీ నేడు పంటలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు కూడా పంట మార్పిడి చేస్తున్నారు. అంతే కాకుండా ఏ పంట వేసినా నష్టం వాటిల్లడంతో పాటు అప్పులు కూడా తోడుగా వస్తున్నాయి. దీంతో ప్రకృతి వైపరీత్యాలతో విపరీతంగా నష్టపోతున్నారు. ఇదే క్రమంలో పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో సరైన మద్దతు లభించక, పెట్టుబడులు కూడా చేతికందని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ఈ క్రమంలో కొంతమంది రైతులు మిర్చి పంటలను తొలగించి సబాబులను సాగు చేస్తుండగా.. మరి కొంతమంది రైతులు పంటల మార్పిడిపై అవగాహన తెచ్చుకొని పసుపు పంటలపై ఆసక్తి చూపుతున్నారు. ఈ సీజన్లో మండలంలో లింగాల, వత్సవాయి, పోచవరం, గంగవల్లి, వేమవరం, ఖమ్మంపాడు తదితర గ్రామాల్లో రైతుల సుమారు వెయ్యి ఎకరాలకుపైగా

పసుపు పంటను సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలుపుతున్నారు. పసుపు ఎకరానికి 30 కింటాల వరకు దిగుబడి వస్తుండగా క్వింటా ధర రూ.12000 నుండి రూ.14 వేల వరకు ధర పలుకుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. నేరుగా ఒక ఎకరానికి రూ.మూడు లక్షల ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలుపుతున్నారు. సాగు ఖర్చులు కింద సగం తీసేసినా నష్టపోయే అవకాశం ఉండదు. వత్సవాయి మండలంలో వచ్చే సంవత్సరం పసుపు సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు తెలుపుతున్నారు.

పారదర్శకంగా బిల్లులు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పారదర్శకంగా బిల్లులు చెల్లించాలని ఎస్‌టియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగ్గయ్యపేట మండల పరిషత్‌లోని ఉపాధ్యాయుల జీతాల బిల్లులను కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వుల మేరకు ఎమ్ఆర్‌సిలోని డేటా ఎంట్రీ ఆపరేటర్‌తో మాత్రమే చేయించాలని, ఉపాధ్యాయులతోగానీ, సంఘ సభ్యులతోగానీ బిల్లులు చేయించరాదని కోరుతూ ఎస్‌టియు జగ్గయ్యపేట నాయకులు మంగళవారం చిల్లకల్లు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ ఎల్.చిట్టిబాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు టివిఎల్.నరసింహారావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీహరి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రాజేంద్ర, జె.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు సి.హెచ్.వెంకటేశ్వర్లు, సి.హెచ్.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చెన్నుబోయిన చిట్టిబాబును కొండపల్లి యాదవ సంఘం నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. సన్మానించిన వారిలో మాజీ మండల ప్రధాన కార్యదర్శి సాకిరి వెంకట నరసయ్య, యూనిట్ ఇన్చార్జ్ దొడ్డాకుల వెంకటేశ్వరరావు, డివిజన్ పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రమేష్, డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి పటా పంచల శివ, తెల్లగొర్ల వెంకటేశ్వరరావు, బైనబోయిన వెంకట పద్మారావు, కడియం కృష్ణ ఉన్నారు.

నిలిచిన సహకార సేవలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

సహకార సంఘాల ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన బాట పట్టారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకపోవడంతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక(జేఏసీ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా ఈ నెల ఆరో తేదీ నుంచి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపారు. ఈ నెల 8న రాష్ట్ర వ్యాప్తంగా డిసిసిబి బ్రాంచ్‌ల ముందు సొసైటీలకు తాళాలు వేసి ధర్నా నిర్వహించారు. ఈ క్రమంలో బుధవారం అన్ని జిల్లా సహకార కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. 22న రాష్ట్రంలోని అన్ని డిసిసిబి ప్రధాన కార్యాలయాలయాల ఎదుట ధర్నా, 29న రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగులతో విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా చేయనున్నట్లు ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్నట్లు తెలిపారు. జనవరి 5వ తేదీన విజయవాడ ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్షలకు జెఏసి ప్రకటించింది. ఉమ్మడి జిల్లాలో 425 సహకార సంఘాల్లో రోజు వారి వేతనంతో పని చేసే మొత్తం 2000 మంది వరకు కార్మికులు ధర్నాలో పాల్గొనడంతో సంఘం కార్యాలయాలకు తాళాలు పడ్డాయి.

పివి నరసింహారావుకు నివాళి

ప్రజాశక్తి - తిరువూరు : మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరువూరులోని రాజీవ్ భవన్‌లో మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమలేసి నివాళులు అర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ తిరువూరు అధ్యక్షులు బొడ్డు ప్రకాశరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఈ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా భారత మాజీ ప్రధాని చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్ బాబు, ఉప్పలపాటి లక్ష్మీ దాస్, గంజా కష్ణమో హన్, పర్వతం రామారావు, చిన్నంశెట్టి నాగేశ్వర రావు, గంధం శ్రీనివాసరావు, బుజ్జి పాల్గొన్నారు.

పలుచోట్ల సెమీ క్రిస్మస్ వేడుకలు

మైలవరం : స్థానిక వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యేసు క్రీస్తు జన్మ వృత్తాంతమును వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, కరస్పాండెంట్ పి రాజారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం: స్థానిక సెయింట్ జేవియర్ పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ టి.ప్రవీణ క్రిస్మస్ కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్, క్యాంపస్ ఇంచార్జి సురేష్, కల్చరల్ ఇంచార్జి దుర్గారావు, హైస్కూల్ ఇంచార్జి కరీమున్నీసా పాల్గొన్నారు. నోవా ఫార్మసీ కళాశాలలో సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో పాస్టర్ నెహమయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఈవి నాగబాబు మాట్లాడుతూ క్రీస్తు మార్గం అందరికీ ఆదర్శం అని, ఆయన మార్గంలో పయనిస్తూ సత్యం ధర్మం పాటించాలని విద్యార్థులకు సూచించారు. నందిగామ : నందిగామ మండలం రాఘవపురం రోడ్‌లో గల న్యూ వేవ్ ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో మంగళవారం సెమీ-క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్, సెక్రెటరీ శ్రీనివాసరావు, డైరెక్టర్ యల్లంకి రామ్మోహన్ రావు, ప్రిన్సిపాల్ కందుల వెంకట్ రావు, వైస్ ప్రిన్సిపాల్ శాంతి శ్రీ పాల్గొని స్ఫూర్తిదాయకమైన క్రిస్మస్ సందేశాలను అందించారు. స్కూల్ సిబ్బందికి ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల వెంకట్ రావు దుస్తులు, బహుమతులు అందజేశారు. జగ్గయ్యపేట: పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో సెమీ క్రిస్టమస్ వేడుకలు మంగళవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక కాకానినగర్ ఎల్ఈఎఫ్ చర్చి పాస్టర్ కె శ్యాంసన్ హాజరై ప్రసంగిస్తూ ఎదుటి వారిని ప్రేమించటమే క్రైస్తవత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జగ్గయ్యపేట ఇన్చార్జ్, స్కూల్ సెక్రటరీ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి, ప్రిన్సిపాల్ అలెక్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మైలవరంలో...

జగ్గయ్యపేటలో...

ఇబ్రహీంపట్నంలో..

నందిగామలో..

అక్షయపాత్ర వంటశాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి - గుడివాడ : రుచి, శుచి, పోషకాలతో కూడిన ఆహారాన్ని నిత్యం వేలాదిమంది విద్యార్థులకు అందించే అక్షయ పాత్ర ఫౌండేషన్ కేంద్ర వంటశాల ఏర్పాటు కావడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ డి.కెబాలాజీతో కలసి ఎమ్మెల్యే రాము అన్నారు. మంగళవారం పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో 1.60 ఎకరాల భూమిలో హరే కష్ణ మూమెంట్ అక్షయపాత్ర ఫౌండేషన్ రూ.10 కోట్ల నిధులతో నిర్మిస్తున్న కేంద్రీయ మధ్యాహ్న భోజన వంటశాల భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమాలు ఇస్కాన్ సంప్రదాయం ప్రకారం హెూమ పూజల్లో కలెక్టర్ డి.కె బాలాజీ, ఎమ్మెల్యే రాము, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొని పూర్ణాహుతిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అక్షయపాత్ర రీజనల్ అధ్యక్షుడు వంశీధర దాస మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు గోపాలశాస్త్రి గోవింద, పాల్గుణ దాస, విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, గుడివాడ ఆర్‌డివో బాలసుబ్రమణ్యం, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి పాల్గొన్నారు.

పామర్రులో గురుమూర్తిని అభినందిస్తున్న దృశ్యం

గురుమూర్తికి అభినందనలు

ప్రజాశక్తి-పామర్రు : కృష్ణాజిల్లా తెలుగు దేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ వెరంకి గురుమూర్తిని పలువురు ప్రముఖులు మంగళవారం పామర్రు ఎమ్మెల్యే కార్యాలయంలో శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, కాపుల వెల్ఫేర్ స్టేట్ డైరెక్టర్ సాయిల పుష్పవతి,చేవూరు గ్రామ నీటి సంఘం అధ్యక్షులు సాయిల ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ గౌడ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరాం ప్రసాద్,జిల్లా టిడిపి ప్రచార కమిటీ కార్యదర్శి చాట్ల పెదరమేష్,ఈడే అంజి బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : వీరంకి వెంకట గురుమూర్తికి అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి నాయకులు ఘనంగా సత్కరిం చారు. మంగళవారం మొట్టమొదటిసారిగా అవనిగడ్డ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి సత్కరించారు. నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి .వెంకటేశ్వరరావు, కోడూరు, చల్లపల్లి మండల పార్టీల అధ్యక్షులు బం శ్రీనివాసరావు, మోర్ల రాంబాబు, నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ సత్కరించిన వారిలో ఉన్నారు.అలాగే వీరంకి గురుమూర్తి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాదును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురుమూర్తిని అభినందించి, సత్కరించారు. టిడిపి నియోజక వర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీయొద్దు

- మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు

మాట్లాడుతున్న కొల్లాటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కోడూరు : పాలకాయతిప్ప మత్స్యకారుల జీవనాధారమైన పాలకాయతిప్ప సముద్ర సింకు రేవు వద్ద కట్టెస్తున్న బోట్లను వెంటనే తీసేయాలంటున్న ఏపీ టూరిజం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో కోడూరు మండలం పాలకాయతిప్ప గ్రామం లో మత్స్యకారుల బోట్లు రేవు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకాయతిప్ప గ్రామంలో నివసిస్తున్న మత్స్యకారుల 200 సంవత్సరాల కిందట మత్స్యకారుల ఒదరూ కలిసి వేటకి అనుకూలంగా ఉండేలా సముద్రపు మోగ నుండి పాలకాయతిప్ప వరకూ తవ్వి కాలువ ఏర్పాటు చేశారని అన్నారు. స్వయంకృషితో ఏర్పాటు చేసుకున్న బోట్ల రేవును టూరిజం పేరుతో అభివద్ధి చేస్తానని ఏపీ టూరిజం శాఖ ఖాళీ చేయించడం ప్రజల సొమ్మును దోచుకోవడం తప్ప మరొకటి కాదని అన్నారు. టూరిజాన్ని అభివద్ధి చేయాలంటే కష్ణానది పాయలు అనేక ప్రాంతాలు ఉన్నాయని కావాలంటే దీని ప్రక్కన మరొక పాయ తవ్వి ఫిషింగ్ జెట్టి నిర్మించి అక్కడ నుంచి టూరిజం బోట్లు వెళ్లే తట్టుగా ఎంతో అభివద్ధి చేయొచ్చని, తద్వారా ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. తక్షణమే నిర్ణయాన్ని విరమించుకోపోతే ఉద్యమం చేపడుతావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార్మిక సంఘం జిల్లా నాయకులు కోపనాతి తాతయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కోడూరు మండలం కార్యదర్శి పి మోహన్రావు, పాండు, పోతురాజు వెంకటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కైకాల కళామందిర్‌ను అందుబాటులోకి తేవాలి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడలో కైకాల కళామం దిర్‌ను ప్రజలకు అందుబాటులోకి తేవాలని కైకాల సేవాసమితి పెద్దలు, కళాకారులు పేర్కొన్నారు. నవరస నటనా సార్వభౌముడు స్వర్గీయ కైకాల సత్యనారాయణ తృతీయ వర్ధంతి కార్యక్రమాలను గుడివాడ కాపు సేవాసమితి, కళాకారుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా సేవా సమితి పెద్దలు, కళాకారుల సంఘ నాయకులు కైకాల విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగం ఉన్నంతకాలం ప్రజల హృదయాల్లో కైకాల నిలిచి ఉంటారని ఈసందర్భంగా కొనియాడారు. సాధారణ వ్యక్తిగా మొదలై లెజెండ్ స్థాయికి ఎదిగిన కైకాల ప్రజానేతగా గుడివాడ, స్వగ్రామం కౌతవరం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. గుడివాడలో కైకాల కృషి ఫలితంగా ఏర్పాటైన కైకాల సత్యనారాయణ కళామందిరం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణ, మాజీ అధ్యక్షులు సుంకర గాంధీ, నల్లగంచు రాంబాబు, అధ్యక్షులు నరహరిశెట్టి ప్రసాద్, కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు నెరుసు చింతయ్య, ప్రభాకర నాట్య మండలి ప్రధాన కార్యదర్శి మట్టా రాజా తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలతో అనర్థాలు

ప్రజాశక్తి-గన్నవరం : బాల్య వివాహాల నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల ప్రచార కార్యక్రమం ముగింపు సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లోని అనేక పాఠశాలల్లో మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.తరిగొప్పల, వీరపనేని గూడెం, కానుమోలు తదితర పాఠశాలల్లో జరిగిన ఈ కార్యక్రమాలలో ఐసిడిఎస్ అధికారులు మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం గత 100 రోజులుగా నిర్విరామ ప్రచారం చేస్తోందని, ఈ ప్రయత్నం ద్వారా సామాజిక చైతన్యం పెంపొందించడంలో సహాయపడిందని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలని అభ్యర్థించారు. అలాగే, కిశోర బాలికల ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, వారికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం ప్రధానమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎల్ దుర్గాదేవి, కె శాంతి శిరీష, కె సత్యవాణి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ

కార్యకర్తలు ఎం, సత్యవతి, ఎం రమాదేవి, సిహెచ్ హిమకుమారి, జగదీశ్వరి, లతాకిరణ్,టి నాగమణి, వాణికుమారి, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విశ్వనాథ ప్రసన్న ఆదేశాల మేరకు సూపర్ వైజర్ విశ్రాంతమ్మ ఆధ్వర్యంలో చల్లపల్లి మండలం పాగోలు పంచాయతీ శివారు ఎన్టీఆర్ మోడల్ పాఠశాలలో మంగళవారం బాల్య వివాహాలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహిళా కానిస్టేబుల్(జి ఎం ఎస్ కె) లావణ్య మాట్లాడారు. అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం కార్యదర్శి విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రజలకు సుపరిపాలన అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నాణ్యత ప్రమాణాలు విధిగా పాటిస్తూ ప్రజలకు సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులకు ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ లోని కలెక్టరేట్లోని మీకోసం సమావేశం మందిరంలో సుపరిపాలన వారోత్సవాలలో భాగంగా జిల్లా అధికారులకు కార్యశాల నిర్వహించి సుపరిపాలన ఏవిధంగా అందించాలో సప్త సూత్రాలను వివరిస్తూ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరు ఓపికతో వింటారో వారు మంచి పరిపాలన అధికారిగా పేరు తెచ్చుకుంటారన్నారు. సుపరిపాలన అందించాలంటే సప్త సూత్రాలను విధిగా పాటించాలన్నారు. అందులో మొదటిది నిస్వార్థంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలన్నారు. డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, డిఎస్ఓ మోహన్‌బాబు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరాం ప్రసాదు, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్ పాల్గొన్నారు.

పలు పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలోని పాఠశా లల్లో విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయులు విద్యా ర్థుల మధ్య గల అవినాభావ సంబంధాలు, మౌలిక భౌతిక వనరులు, విద్యార్థుల్లో పఠనాశక్తి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలను అకాడమిక్ మానిటరింగ్ టీం పరిశీలించింది. మండలంలోని కూచిపూడి హై స్కూల్‌తో పాటు భట్ల పెనుమర్రు జిల్లా పరిషత్ హై స్కూల్, భట్లపెనుమర్రు, మల్లికార్జున పురం బార్లపూడి (ఏ ఏ), ఎంఎంఆఫ్ కూచిపూడి పాఠశాలల్లో తనిఖీ నిర్వహిం చారు. దీనిలో భాగంగానే కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హై స్కూల్‌కు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించారు. ఎకడమిక్ మానిట రింగ్ టీం కు ఎంఈఓ 1 ఏ భాను ప్రకాష్, ఎంఈఓ 2 కే శ్రీలక్ష్మి నాయకత్వం వహించగా ప్రధానోపాధ్యాయులు వివి సంజీవరావు (పెడసనగల్లు), నిమ్మగడ్డఉమాశ్రీ (మొవ్వ), ఈ సమాధాన రావు (కోసూరు), కాసాని అరుణ (నిడుమోలుం) పర్యవేక్షణలో పాఠశాలల్లోని లెక్కలు, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం, ఇంగ్లీషు, తెలుగు, హిందీలకు చెందిన సబ్జెక్టు టీచర్స్ తరగతి గదులలో పిల్లలలోగల టాలెంటును పరిశీలించారు.

ఐపిఎ గుడ్లవల్లేరు బ్రాంచ్‌కు ప్రత్యేక సాఫల్య పురస్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ (ఐపీఏ) గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్‌కు 2025 సంవత్సరానికి గాను ప్రత్యేక సాఫల్య పురస్కారం లభించింది. ఈ విషయాన్ని మంగళవారం గుడ్లవల్లేరు వి.వి.ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు విలేకరులకు తెలిపారు. ఈ పురస్కారాన్ని ఐపీఏ గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్ అధ్యక్షురాలు డాక్టర్ పి.రవీశ, ఉపాధ్యక్షురాలు కె.పరిమళ స్వీకరించారన్నారు. ఈ పురస్కార ప్రదానోత్సవం గత శనివారం బెంగుళూరులో నిర్వహించిన ఐపీఏ అవార్డ్స్ ఫంక్షన్‌లో ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు ఆర్.ఎన్.గుప్తా చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారని తెలిపారు. ఐపీఏ గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్ ఈ ఏడాది కాలంలో నిర్వహించిన వృత్తిపరమైన, అకడమిక్, సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ ప్రత్యేక సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణరావు కొనియాడారు. ఈ పురస్కారం ఐపీఏ గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్ సభ్యులందరి సహకారం వల్ల సాధ్యమైందని ఐపీఏ గుడ్లవల్లేరు లోకల్ బ్రాంచ్ అధ్యక్షురాలు డాక్టర్ పి.రవీశ తెలిపారు.

పాఠశాలకు క్రీడా పరికరాలు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రభుత్వ పాఠశాలలో విద్యాభి వృద్ధి కొరకు దాతలు అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని చల్లపల్లి మండల పరిషత్తు అధ్యక్షు రాలు కోట విజయ రాధిక అన్నారు. హైదరాబాదులో విద్యను అభ్యసిస్తున్న సుంకర ఆదిత్య రామ్ తల్లిదండ్రులు హేమంత్, శ్రీ అర్చనలతో కలిసి పురిటిగడ్డ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పలురకాల విద్యా, క్రీడా సామాగ్రిని మంగళవారం అందజేశారు. రాష్ట్రనాటక అకాడమీ డైరెక్టర్ పైడిపాముల స్వప్న, హెచ్‌ఎం దేవరపల్లి సురేష్ బాబు,గ్రామ ప్రముఖులు సుంకర గాంధీ వరప్రసాద్, నాదెండ్ల సుధాసాగర్, భవసాగర్ పాల్గొన్నారు.

చిన్నారుల ఉన్నతి కోసం పొదుపు పథకాలు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన చిన్న పిల్లలు వారి విద్య, వివాహం తదితర భవిష్యత్తు అవసరాల కోసం గోదావరి కృష్ణ భవిష్య 369 పేరుతో పొదుపు పథకాలను ప్రారంభించినట్లు గోదావరి కృష్ణ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మేడూరి జీవన్ వెంకట్రావు పేర్కొన్నారు. మంగళ వారం పరాస్ పేట సత్య కన్వెన్షన్ సెంటర్లో భవిష్య 369 పథకం గోడపత్రిక ఆవిష్కరించి పాత్రికేయులతో మాట్లాడారు. 1995 సహకార చట్టం ద్వారా ప్రారంభమైన గోదావరి కష్ణ కోఆపరేటివ్ సొసైటీ ఉమ్మడి కష్ణా జిల్లాలో ఇప్పటికి 23 శాఖల ద్వారా సుమారుగా 17,000 మంది పైగా ఖాతాదారులకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించడంతో పాటు సామాన్య మధ్యతరగతి వర్గాలకు చెందిన చిరు వ్యాపారులకు అధిక వడ్డీల భారం నుంచి విముక్తి కల్పించి ఉజ్వల లోన్స్ ఇచ్చినట్లు చెప్పారు. వచ్చే ఆరు నెలల్లో అల్పాదాయ కుటుంబాలకు చెందిన చిన్నారులు ప్రాథమిక విద్యకు సంబంధించి అవసరమైన పొదుపు పథకాల ప్రారంభానికి సర్వే జరుపుతున్నట్లు చెప్పారు. గోదావరి కృష్ణ కోఆపరేటివ్ సొసైటీ, రీజనల్ హెడ్ శివరామకృష్ణ, మచిలీపట్నం శాఖ మేనేజర్, క్లస్టర్ హెడ్‌విఎస్ ఆర్ ఆంజనేయులు, చల్లపల్లి శాఖ మేనేజర్ బుద్ధకిషోర్ పాల్గొన్నారు.

నైతిక విలువలతోనే బంగారు భవిష్యత్తు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : నైతిక విలువలు పాటించడం ద్వారానే యువతకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. శాయన వీరభద్రయ్య- వీర రాఘవమ్మ సేవా సమితి అధినేత, రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శాయన సుశీలరావు కుమార్తె, ప్రముఖ సంఘ సేవకురాలు, ప్రవాస భారతీయురాలు శాయన సంధ్య సన్మాన కార్యక్రమం మంగళవారం మచిలీపట్నంలోని ఆర్కే కళాశాలలో ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా ఆర్కే కళాశాల అధినేత డీసీఎంఎస్ చైర్మన్ , జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాయం చేసే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. సన్మాన గ్రహీత శాయన సంధ్య మాట్లాడుతూ చదువు మనిషి ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సభకు ప్రముఖ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ అధ్యక్షత వహించగా శాయన సుశీల రావు, సచాయ్ హెూటల్ అధినేత బండి సత్యనారాయణ, ఆర్కే కళాశాల ప్రిన్సిపాల్ శివరామకష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రత్యేక కార్యక్రమాలు

• కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ : ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం అందించి సమాజంలో ఎదిగేలా చేసేందుకు, మహిళల సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకునేలా గ్రామస్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో మిషన్ శక్తి జిల్లాస్థాయి కమిటీ సమావేశంతో పాటు వరకట్న నిషేధ చట్టం - 1961 అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బేటీ బచావో బేటీ పఢావో, వన్ స్టాప్ సెంటర్, నారీ అదాలత్, ఉమెన్ హెల్ప్ లైన్ (181), ప్రధానమంత్రి మాత వందన యోజన, శక్తి సదన్, శక్తి నివాస్ తదితరాల అమలుపై సమీక్షించి.. మరింత సమర్థవంత అమలుకు సూచనలు చేశారు. భర్తను కోల్పోయిన, బంధువులతో నిరాదరణకు గురైన స్త్రీలు, లైంగిక వేధింపులకు గురైన స్త్రీలు వంటివారికి ఆపన్న హస్తం అందించి, సమాజంలో ఉన్నతంగా ఎదిగేందుకు చేయూతనిచ్చేందుకు ఉన్న కార్యక్రమాలను పటిష్టంగా అమలుచేయాలని సూచించారు. శక్తి సదన్‌ల ద్వారా అందుతున్న ఉచిత వసతి, ఆహారం, వైద్య సదుపాయాలు, వత్తి, నైపుణ్య శిక్షణ, న్యాయపరమైన సలహాలు, సామాజిక ఆర్థిక భద్రత, సోషల్ కౌన్సెలింగ్ తదితరాలపై అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు వాసవ్య మహిళా మండలి, గ్రామ వికాస్ వంటి స్వచ్ఛంద సంస్థలతో కలిసి అవగాహన శిబిరాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జి.రేష్మి (వాసవ్య మహిళా మండలి), వీడీ సత్యనారాయణరెడ్డి (గ్రామ వికాస్), డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, సమన్వయ శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కచేరీ

విజయవాడ : "అనిత ఆర్ట్స్" సమర్పణలో 'పాట పాడుదాం - 6' తెలుగు సినీ సంగీత విభావరి మంగళవారం రాత్రి గాంధీనగర్ ఆశీష్ స్టూడియోస్ లో ప్రేక్షకుల్ని అలరించింది. సంస్థ వ్యవస్థాపకులు, గాయకులు గొర్రెపాటి పవన్ కుమార్ నిర్వహణలో- ఔత్సాహిక గాయనీ గాయకులు తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి (వాస్తు సిద్ధాంతి, కళాపోషకులు), రామక ష?మాచార్యులు, వసంత్ కుమార్, వడ్డాది సూర్య కామేశ్వరి, పార్థసారథి, సుమలత, నడకుదురు ఝాన్సీ, ఎం.మీనాకుమారి తదితరులు వివిధ సినిమాల్లోని హిట్ సోలో, డ్యూయెట్ సాంగ్స్ పాడి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. వ్యాఖ్యానం: ప్రసాదరెడ్డి. ట్రాక్స్ అండ్ సౌండ్స్: సూర్య అందించారు.

ఫుట్‌బాల్ పోటీలకు కెబిఎన్ విద్యార్థులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పోటీల్లో తమ కళాశాల జట్టు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని, దక్షిణ భారత స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 18, 19 తేదీలలో ఆంధ్రా లయోలా కళాశాలలో యూనివర్సిటీ స్థాయి పోటీలు జరిగినట్లు చెప్పారు. కేరళలోని కాలికట్ యూనివర్సిటీలో ఈ నెల 24 నుంచి జరగబోయే దక్షిణ భారత విశ్వవిద్యాలయాల స్థాయి ఫుట్బాల్ పోటీలలో పాల్గొనబోయే ఆంధ్రప్రదేశ్ జట్టులో తమ విద్యార్థి క్రీడాకారులు ఆరుగురు ఎంపిక కావటం తమ కళాశాలకు గర్వకారణం అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎం.లీలా మనోహర్, బి.ప్రేమ్ తేజ, కే.దీపక్ చందు, పి.ప్రదీప్, సిహెచ్.అక్షర అనుదీప్, బి. దుర్గాప్రసాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఉత్తమ స్థాయి శిక్షణ ఇస్తున్న వ్యాయామ విభాగాధిపతి డి.హేమచంద్రరావుని సత్కరించారు. రతన్ టాటా ఇంక్యుబేషన్ హబ్ సీఈఓ జి.కష్ణన్, ఎస్ ఆర్ ఎస్ వి బీఈడీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మాజేటి సతీష్, ఎస్ కే పి వివి విద్యా సంస్థల ఏఓ డాక్టర్ వి. నారాయణ రావు క్రీడాకారులను అభినందించి సత్కరించారు.

30న జైరాజ్ స్మారక పురస్కార ప్రదానోత్సవం

విజయవాడ : గాన కోకిల, గాన గంధర్వ, గండపెండేరధారి ఇత్యాది అనేకానేక బిరుదులు, ఘన సత్కారాల గ్రహీత, ప్రముఖ రంగస్థల నటులు గుమ్మడి జైరాజ్ 17వ జాతీయ స్మారక పురస్కార ప్రదాన మహోత్సవం ఈనెల 30న యనమలకుదురు పంచాయితీ గ్రౌండ్స్ లో ఘనంగా జరుపనున్నట్లు నిర్వహణ సంఘం "గుమ్మడి జైరాజ్ కళాపీఠం" అధ్యక్షులు గుమ్మడి విజయకుమార్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం జైరాజ్ స్మారక మహోత్సవ పోస్టర్ ను 'కళాబంధు', టి.డి.పి. పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆవిష్కరించారు. జైరాజ్ జాతీయ పురస్కారాన్ని ఈ ఏడాది ప్రముఖ రంగస్థల నటులు, అనేక అవార్డుల విజేత వి.ఎస్.మాధవ్ కు అందజేయనున్నట్లు విజయకుమార్ తెలిపారు. కళా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న 15 మంది సీనియర్ కళాకారులను కూడా ఈ సందరరేగా ఘనంగా సన్మానిస్తామన్నారు. 30వ తేదీ రాత్రి 5 నాటక సన్నివేశాల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఆనాటి కార్యక్రమంలో ఏపీ నాటక అకాడమీ చైర్మ న్, జైరాజ్ సహాధ్యాయి, ప్రముఖ అంతర్జాతీయ నటులు గుమ్మడి గోపాలక ష?, ప్రముఖ ప్రజా వాగ్గేయకారులు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న సహా పలువురు ప్రముఖులు పాల్గొంటారని 'కళాపీఠం' నాయకులు జీవన్ కుమార్ వివరించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గోళ్ల నారాయణరావు, మోత్రు ఆంథోనీ, అగురు త్రినాథ్ నాయుడు, మోడి ఆంజనేయులు, దమ్ము సాల్మన్ రాజు తదితరులు కూడా పాల్గొన్నారు.

ఆదర్శ రైతు వేమూరికి సత్కారం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జీవశాస్త్రాల విభాగం రైతు దినోత్సవ సందర్భంగా ఘంటసాల మండలం దేవరకోట గ్రామానికి చెందిన ఆదర్శ రైతు వేమూరి రత్నగిరిరావును మంగళవారం ఘనంగా సత్కరించింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేకా రమేశ్, డైరెక్టర్ వి.బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, వక్ష విభాగాధిపతి డా. పువ్వాడ శ్రీనివాసరావులు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. తనకు జరిగిన సత్కారానికి ప్రతిస్పందనగా రైతు రత్నగిరిరావు మాట్లాడుతూ రైతులు వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమ, పశుపోషణ, కోళ్ళ పెంపకంపై దష్టి పెట్టాలని, యువతరం వ్యవసాయ విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు.

గొల్లపూడి సమగ్రాభివృద్ధికి ఫ్లైఓవర్ నిర్మాణం అవస్యం

ప్రజాశక్తి- విజయవాడ సిటీ: విజయవాడ రూరల్ మండలంలో "గొల్లపూడి గ్రామ సమగ్రాభివృద్ధికి ఫ్లై ఓవర్ నిర్మాణం అవశ్యమని" మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అభిప్రాయపడ్డారు. గ్లొపూడిలలో శాసనసభుని కార్యాలయంలో గొల్లపూడి గ్రామంలో ప్రధాన రహదారి గ్రామస్తుల అభిప్రాయ సేకరణకు మంగళవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) , మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఈ సమావేశంలో పాల్గొని గ్రామస్తుల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దీనిపై గ్రామస్తులపై చర్చలు జరిపారు. గొల్లపూడిలో ఫ్లై ఓవర్ నిర్మాణం బదులు రహదారి విస్తరించాలనే ప్రతిపాదనలు రాగా, దీనివల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని పలువురు పేర్కొన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గొల్లపూడి గ్రామ ప్రజల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న రోడ్డును అలానే ఉంచుతూ డివైడర్ మధ్యలో ఒకే పిల్లర్‌తో నాలుగు లైన్ల ఫ్లై ఓవర్ నిర్మించడంతో పాటు ఫ్లై ఓవర్ పైకి ఎగ్జిట్, ఎంట్రీలు ఉండే విధంగా డిజైన్ చేయడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణం తర్వాత కింద ఉన్న రోడ్డు డీ నోటిఫై గురించి తదుపరి ఆలోచించి నిర?యం తీసుకుందామన్నారు. వెస్ట్ బైపాస్ కు సర్వీస్ రోడ్లు, కొండపల్లి నుంచి మిల్క్ ప్రాజెక్టు వరకు రైల్వే ట్రాక్ ఇరువైపులా డ్రెయిన్ల నిర్మాణానికి కూడా ఎంపీ గారు క షి చేశారని అన్నారు. రాయనపాడు వద్ద ఆర్.ఓ.బిల నిర్మాణం కూడా త్వరలోనే చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) గారు, బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంఛార్జి నూతులపాటి బాల కోటేశ్వరరావు (బాల), స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

కృష్ణవేణి స్కూల్ రోడ్డును పునర్నిర్మిస్తాం : గద్దె

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తూర్పు నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్‌లోని ప్రధాన రహదారుల్లో ఒకటైన చెన్నుపాటి శేషగిరిరావు రోడ్డు (కృష్ణవేణి స్కూల్ రోడ్డు)లో కొత్తగా డ్రైనేజీ పైపులు అమర్చడంతో పాటుగా రోడ్డును కూడా పునర్నిర్మిస్తామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. మంగళవారం ఉదయం 9వ డివిజన్ కృష్ణవేణి స్కూల్ రోడ్డు డి-మార్ట్ దగ్గర జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులపై కార్పోరేషన్ అధికారులతో గద్దె రామమోహన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటమటలంక, దర్శిపేటకు ప్రధాన రహదారి అయిన కృష్ణవేణి స్కూల్ రోడ్డులో భూగర్భ డ్రైనేజీ పైపులు దెబ్బతిని రోడ్డుపై గుంతలు పడుతున్నాయని వివరించారు. కొత్త పైపులు అమర్చడానికి ఎంత వ్యయం అవుతుందనే అంచనాలను అధికారులు రూపొందించారని చెప్పారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దష్టికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. చెన్నుపాటి గాంధీ మాట్లాడుతూ కృష్ణవేణి స్కూల్ రోడ్డు (చెన్నుపాటి శేషగిరిరావు రోడ్డు)లో డ్రైనేజీ పైపులు ధ్వంసం కావడంతో రోడ్డుపై తరచూ గుంతలు పడుతున్నాయని, త్వరగా రోడ్డును నిర్మాణం చేయాల్సిందిగా అధికారులను ఆయన కోరారు. కార్పొరేటర్ చెన్నుపాటి క్రాంతిశ్రీ, కార్పోరేషన్ సి.ఇ.సత్య కుమారి, ఇఇ సామ్రాజ్యం, ఎఇ జస్వంత్ పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి- విజయవాడ సిటీ: 43వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు మోరబోయిన రాంబాబు ఆధ్వర్యంలో ఊర్మిళానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన టీడీపీ కార్యాలయాన్ని రాష్ట్ర దూదేకుల సహకార కార్పొరేషన్ చైర్మన్ కే నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్నతో కలిసి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 43వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ బలోపేతంలో ఈ డివిజన్ అధ్యక్షుడు మోరబోయిన రాంబాబు పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని కొనియాడారు. త్వరలో పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ప్రతి డివిజన్‌లో సమస్యలను పరిష్కరించటానికి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర నూర్ బాషల కార్పొరేషన్ చైర్మన్ నాగూల్ మీరా పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, మాజీ కార్పొరేటర్ ఖాదర్ బాషా తోపాటు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.